**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 3 జూలై, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం:** **అల్లూరి సీతారామరాజు స్మారక కేంద్రాలను అభివృద్ధి చేయాలని, పోలవరం ప్రాజెక్టుకు అల్లూరి పేరు పెట్టాలని కోరుతూ...**

**అయ్యా!**

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జన్మించిన పాండ్రంగి (విశాఖ జిల్లా), సమాధి చేయబడ్డ కృష్ణదేవిపేట (అనకాపల్లి జిల్లా) గ్రామాలను జూలై 2వ తేదీ మా పార్టీ కార్యకర్తలు, స్థానిక గ్రామ పెద్దలతో కలిసి సందర్శించాను. ఆయన స్ఫూర్తి యువతరంపై ప్రగాఢంగా ఉంది. దానికనుగుణంగా వారి జ్ఞాపక చిహ్నాలను భద్రపర్చడం లేదు. ఆయన జన్మించిన పాండ్రంగి గ్రామం వర్షాలు వస్తే జలద్వీపంగా మారుతుంది. రహదారిపై ఉన్న గోస్తనీ నది మీద వంతెన లేదు. దానితో రాకపోకలు కూడా ఆగిపోతున్నాయి. ఇప్పటికే పలు సీజన్‌లలో నలుగురైదుగురు మరణించినట్లుగా గ్రామస్తులు తెలిపారు. ఆయన జన్మించిన గృహంలో రెండు విగ్రహాలు తప్ప మరేమీ లేవు. ఒక విగ్రహం నిర్వహణ లేక తుప్పల మధ్య ఉన్నది.

కృష్ణదేవీపేట సమాధుల ప్రాంతాన్ని స్వచ్ఛంధ సంస్థలు, కొన్ని సంఘాలు, వ్యక్తులు శ్రద్ధ తీసుకొని పార్కుని అభివృద్ధి చేశారు. కానీ దాని నిర్వహణకు ప్రభుత్వం బాధ్యత తీసుకోకపోవడం విచారకరం. ముగ్గురు కార్మికులు పార్కులో పనిచేస్తున్నారు. వారికి మూడు సంవత్సరాలుగా వేతనాలు ఇవ్వడం లేదు. అయినా వారు సీతారామరాజుపై ఉండే గౌరవంతో మొండికి పడి పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీని నిర్వహణకు నిధులు వెచ్చించి ఆ ముగ్గురు కార్మికులకు కనీస వేతనాలు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

తెలుగుజాతి గర్వించదగిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జూలై 4న ఘనంగా నిర్వహించబోతున్నాయి. **ఆ స్ఫూర్తికి తగిన విధంగా పై రెండు కేంద్రాలతోపాటు ఆయన స్వగ్రామం మోగల్లు (భీమవరం)తో సహా స్మారక కేంద్రాలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా ప్రకటించాలి. పాఠ్యాంశాలలో అల్లూరి చరిత్ర ఉండాలి. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.**

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి